**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.31.08.2018.**

# <u>మోటారు సైకిళ్ళ దొంగతనం కేసులో నిందితుడికి 3 నెలల జైలు శిక్ష</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని గవర్నరుపేట పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం నెం.153/2018 మరియు 313/2017 సెక్షన్ 379 ఐ.పి.సి.** కేసుల్లో నిందితుడైన గుంటూరు జిల్లా అద్దంకి గ్రామానికి చెందిన గర్బినేని వెంకట్రావు (38)పై ది.31.08.2018న 3వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం రుజువైనందున నిందితుడికి 3 నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి పైన పేర్కొన్న నిందితుడు ది.25.04.2018న సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో పి.డబ్ల్యూ.డి. గ్రౌండ్‌లో జరుగుతున్న ఎగ్జిబిషన్‌కు వచ్చి అక్కడ పార్కింగ్ చేసిన మోటారు సైకిల్‌ను మరియు ది.30.9.2017న ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద ఫుడ్ కోర్టు వద్ద పార్కింగ్ చేసి మోటారు సైకిల్‌ను దొంగిలించడం జరిగింది. జరిగిన మోటారు బైక్ దొంగతనాలకు సంబంధించి బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, తదుపరి దర్యాప్తులో భాగంగా నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ రెండు కేసుల్లో నిందితుడైన గర్బినేని వెంకట్రావు (38)పై ది.31.08.2018న నేరం రుజువు కావడంతో 3వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ జడ్జి జి.వెంకటేశ్వర్లు గారు నిందితుడికి 3 నెలల జైలు శిక్ష విధిస్తూ విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---